

## కూలే వరకు పట్టించుకోరా?

**శ్రీకాళహస్తి పెన్ పవర్ , సెప్టెంబర్ 1 :**
తొట్టంబేడు మండలంలోని కొత్త కండ్రిగ గ్రామంలో విద్యుత్ స్థంభం నేల కొరగటానికి సిద్ధమైంది. ఈ సమస్యను వలుమార్లు విద్యుత్ శాఖ దృష్టికి తెచ్చినా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. మండలంలోని గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు నెలకొరగటానికి సిద్ధం కాగా అలాగే విద్యుత్ లైన్లు చేతులందుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అంతుపట్టని స్థితి చోటు చేసుకుంది. ఈ మండలంలో అత్యధిక భాగంగా వ్యవసాయం సాగుతుంది. అయితే విద్యుత్ లైన్లు, స్థంభాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. జ్ఞానమ్మకండ్రిగలోని రైతు శ్రీనివాసులురెడ్డి పొలాల్లో విద్యుత్ స్థంభం పక్కకు ఒరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే స్పందించాలని కోరుతున్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# సంపాదనతో సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప వ్యక్తిత్వం

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు







**పెల్లకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 1**
స్వార్ధపూరితమైన నేటి రోజుల్లో సంపాదించిన సంపదతో సేవా కార్యక్రమాలతోపాటు, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప వ్యక్తిత్వంతో కూడిన మంచి లక్షణం అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రశంసించారు. సోమవారం తిరుపతి జిల్లా పరిధిలోని పెల్లకూరు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన భాస్కర్ రావు - లలితమ్మ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చాగణం. గౌరీ శంకర్, ప్రెసిడెంట్ వరలక్ష్మి ఏర్పాటుచేసిన లలితమ్మ విద్యా వికాస్ ఉపకార వేతనాల పంపిణీ, డి అడిక్షన్ సెంటర్ శంకుస్థాపన, లలితమ్మ జిమ్- పార్కు ప్రారంభోత్సవాల కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయనతోపాటు సతీమణి,ఆయన కుమార్తె నెల్లూరు స్వర్ణభారత ట్రస్టీ, దీప వెంకట్, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లను వేద మంత్రోచ్చారణ మధ్య ట్రస్ట్ యాజమాన్యం మంగళ మేళాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ నేడు ఎందరో ఆర్థికపరమైన సంపాదనతో సంపన్నులు అవుతున్న ప్రజా సేవా కార్యక్రమాలు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించే గుణాలు ఏ కొద్దిమందికో ఉంటాయన్నారు. కన్న తల్లిదండ్రుల సేవలను, ఉన్న ఊరును మరచిపోకుండా చాగానం చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న గౌరీ శంకర్ - వరలక్ష్మి దంపతులను అభినందిస్తూ, కొని ఆడారు. తిరుపతి జిల్లా పరిధిలో ని పెల్లకూరు గ్రామంలో పుట్టి, హైదరాబాదు నగరంలో స్థిరపడిన గౌరీ శంకర్ ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఇటు పుట్టిన గ్రామంలో కూడా గత కోనేళు ్ళగా పలు జిల్లాలలో బాటసారుల విశ్రాంతి కోసం బల్లలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండల పరిధిలో ఉచిత నీటి సరఫరా, ఉచితంగా కళ్యాణ మండపం, ప్రతి ఇంటికి మామిడి చెట్టు, వృద్ధాప్య లకు కంటి చూపుకు శస్త్ర చికిత్సలు, వైద్య శిబిరాలు, నిరుద్యోగులకు కుట్టు,అల్లికలు, కంప్యూటర్, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం లలితమ్మ విద్యా వికాస్ ఉపకార వేతనం పథకం క్రింద తిరుపతి, నెల్లూరు జిల్లాలోని నిరుపేద, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు 25000 వంతున 60 మందికి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకున్న 17 మంది విద్యార్థులకు పదివేలవంతున చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వాలు ప్రజల కోసం ప్రకటిస్తున్న ఉచిత పథకాలను అలవాటు చేయకూడదని అన్నారు. పిల్లలను చిన్నతనం నుండే క్రమశిక్షణతో పెంచుతూ, మన దేశ సంస్కృతి, సంప్రదాయ విధానాలను కూడా అలవాటు పడే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా చాగనం చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గౌరీ శంకర్ మాట్లాడుతూ నా తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలి, పుట్టిన ఊరికి మేలు చేయాలి, సంపాదనలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఉద్దేశంతో తల్లిదండ్రుల పేరున ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి నాతో పని చేస్తున్న నాలుగు వేల మంది కార్మికుల శ్రమ కూడా సేవా కార్యక్రమాల్లో ఉందని గుర్తు చేశారు. నిరుపేదలు, తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు ప్రతి ఏటా ఆర్థికపరమైన ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరుగుతుంది అని చెప్పారు. ఎందరో నిరుద్యోగులు శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేసుకుని వారి జీవనోపాధికి అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం సంతోషదాయకమన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ మన నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన పెల్లకూరు గ్రామాన్ని గుర్తుపెట్టుకుని సంస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు ఆర్థికపరమైన ఉపాధి చూపిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న గౌరీ శంకర్ దంపతులను అభినందించారు ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు, రంగినేని కృష్ణయ్య, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, స్వర్ణ భారత్ ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ దీప వెంకట్ తదితరులు చాగనం చారిటబుల్ ట్రస్ట్ సేవలను గురించి వివరించారు. వెంకయ్య నాయుడు దంపతులకు వినాయకుడు, వెంకటేశ్వర స్వామి ప్రతిమలను బహకరించారు. ఈ కార్యక్రమంలో చాగనం ట్రస్ట్ సీఈవో సీతారాం నాయుడు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కృష్ణ, నెల్లూరు తిరుపతి జిల్లాల నుండి ప్రజలు, ఉపకార వేతనం లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వందకు వందశాతం పింఛన్లు పంపిణీ చేస్తాం

### మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి



**పలమనేరు,పెన్ పవర్, సెప్టెంబరు 01**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము మరియు చిత్తూరు జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు వందకు వంద శాతం సామాజిక పింఛన్లు పంపిణీ చేసేస్తామని మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి స్పష్టం చేశారు.అన్ని వార్డు సచివాలయ సెక్రెటరీల ద్వారా సెప్టెంబరు ఒకటో తీదీన ఉదయం 6గంటల నుండి సాధ్యమైనంత త్వరగా లబ్దిదారుల ఇంటి ఇంటికీ వెళ్లి పంపిణీ చేశామన్నారు. లబ్దిదారుల ఇంటివద్దకే సంబధిత సచివాలయ సిబ్బంది వెళ్లి అందజేసారన్నారు.ఈ నెల మొత్తము పెన్షన్లు 4537కు గాను 4284 మంది లబ్దిదారులకు 94.42శాతంతో పెన్షన్ పంపిణీ చేయడమైనదని ఆయన వివరించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ


### దివ్యాంగులందరికీ సెప్టెంబర్ నెల పింఛన్లు అందించాం... టిడిపి నాయకులు...

### ప్రతి లబ్ధిదారునికి 4000 రూపాయలు చొప్పున పంపకం...



**సీతారాంపురం పెన్ పవర్–సెప్టెంబర్ 1**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులందరికీ సెప్టెంబర్ నెల అందరికీ పింఛన్లు అందించడం జరిగిందని సోమవారం పింఛన్ల కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద63.61 లక్షల మందికి.2746.5 కోట్లు విడుదల చేసిందని తెలిపారు తర్వాత సీనియర్ నాయకులు. మరియు యువ నాయకులు వికాస్ బాబు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇళ్ల వద్దకే పెన్షన్ కార్యక్రమం పారదర్శక కోసం జియో కోఆర్డినేట్ నమోదు చేస్తున్నట్లు ఎలాంటి అవకతవకలు జరక్కుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. సీతారాంపురం పంచాయతీలోని కోటవీధిలో నివసిస్తున్న ఒకే కుటుంబంలో నివసిస్తున్న బాలయ్య కుటుంబానికి ముగ్గురికి పెన్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లు. తెలుగు యువత నాయకుడు పసుపులేటి వికాస్ బాబు. అప్పని బాలయ్య. మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



**తిరుపతి/పెన్ పవర్/సెప్టెంబర్ 01**
తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబర్ 16వ తేదిన శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వాహన సేవలు ఉంటాయి.

**వాహన సేవల వివరాలు :**

24/09/2025 – సాయంత్రం 05:43 నుండి 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం.

25/09/2025 – ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం

26/09/2025 – ఉదయం 8 గంటలకు సింహ వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనం

27/09/2025 – ఉదయం 8 గంటలకు కల్పవృక్షం వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనం

28/09/2025 – ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుండి రాత్రి గరుడ వాహనం

29/09/2025 – ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనం

30/09/2025 – ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం

01/10/2025 – ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం

02/10/2025 – ఉదయం 6 నుండి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8:30 నుండి 10 గంటల వరకు ధ్వజావరోహణం.

## అసంపూర్తిగా ఉన్న పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలి

### ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆర్డీఓ కి వినతిపత్రం అందజేత.



**కావలి :పెన్ పవర్ – (ఆర్సీ ఇంచార్జ్) సెప్టెంబర్ 1**
కావలి పట్టణంలో సుమారు 15 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలని కోరుతూ సోమవారం ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకుల మాట్లాడుతూ సుమారు 100 గ్రామాల ప్రజల రాకపోకలకు, రావాణాకు అవసరం అయిన పెద్దపవని బ్రిడ్జి ఏళ్ళ కాలం నుండి అసంపూర్తిగా ఉంది అని రైల్వే శాఖ వారు వారి ప్రాంతం వరకు నిర్మాణం పూర్తి అయ్యి 15 సంవత్సరాలు అవుతుందన్నారు. రైల్వే ట్రాక్కు అవతల, ఇవతర ఆక్రమణలు తొలిగించి వారికి నష్టపరిహారం కూడా పూర్తిగా చెల్లించడం జరిగిందన్నారు. మరి ఎందుకు బ్రిడ్జి నిర్మాణం జరగడ లేదు అని ప్రజల కష్టాలు ప్రభుత్వానికి కనపడట లేదా అని ప్రశ్నించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ప్రజలు పట్టణంలోకి రావాలన్నా, నిత్యం రాకపోకలు జరగాలన్నా, కూడా అనేక ఇబ్బందులు పడుతూ పట్టణంలోకి రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని అన్నారు. ఏదైనా అత్యవసరం అయ్యి ఆసుపత్రికి రావాలన్నా అంబులెన్సు రావాడానికి కూడా చాలా సమయం అవుతుంది అని ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే కావలి పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు పూర్తిగా తగ్గిపోతాయని అన్నారు. కనుక కావలి పెద్దపవని బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఇప్పటికే కావలి పట్టణంలో ఉన్న ఉదయగిరి బ్రిడ్జి ట్రాఫిక్ను తట్టుకోలేకపోతుంది అని భారీ వాహనాలు తిరిగి తిరిగి ఉదయగిరి బ్రిడ్జి తీవ్రంగా దెబ్బతినింది అని అంతేగాక ఆ బ్రిడ్జి బరువుకు మించి భారీ వాహనాలు తిరగటం వలన దాని యొక్క జీవితకాలం తగ్గిపోయి పగుళ్లు, నెర్రెలు బారిగా ఉన్నాయి, నిత్యం రిపేర్లు చేయాల్సి వస్తుంది, ఇలానే ఉంటే భవిష్యత్లో ఉదయగిరి బ్రిడ్జిపై ప్రయాణాలు తగ్గించాల్సి వస్తుంది. ఏదైనా ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి అన్నారు. ఒకవైపు ఉదయగిరి బ్రిడ్జీ పరిస్థితి బాగోలేదు మరోవైపు పెద్దపవని బ్రిడ్జి ఏళ్ళ తరబడి అసంపూర్తిగా ఉంది. ఇప్పటికే కావలి పట్టణంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది ప్రజలు తీవ్ర ఇక్కట్లపాలవుతున్నారు. భవిష్యత్లో ట్రాఫిక్ కష్టాలు మరింతగా పెరుగుతాయి. కనుక తక్షణమే 100 గ్రామాలకు అవసరం అయిన పెద్దపవని బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక, కన్వీనర్ కరవది భాస్కర్, దామా అంకయ్య, ఎర్రం శెట్టి కృష్ణ మోహన్, బోసు, దర్గా బాబు, ఆ మంచి సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు దారి చూపండి, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయండి - ఎస్సీ సెల్ వాసు!!

**పెళ్లకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 1**
సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి సోమవారం నాడు పెళ్లకూరు గ్రామానికి విచ్చేసిన సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ గారికి పెళ్లకూరు మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు కన్నలి వాసు దళితుల స్మశాన వాటిక కు దారి, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మార్చండి వినతి పత్రం సమర్పించాడు. పెళ్ల కూరు దళితివాడ కాలనీవాసులు మండల కేంద్రంలో ఉంటూ స్మశానానికి వెళ్లే దారి లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు, ఎస్సీ కాలనీలో మురికి నీరు పోయేదానికి అవకాశం లేక అధ్వానంగా తయారయ్యింది. దీనివలన అనేకమంది విష జ్వరాల బారిన పడుతున్నారు. ఇంతకుముందు ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ ఎన్నోసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్రామానికి స్మశాన వాటిక సుమారు ఒక కిలోమీటర్ దూరం ఉండడంతో వర్షాకాలంలో రైతుల పంట పొలాల మధ్య నడుచుకుంటూ పాడి మోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి. అదేవిధంగా దళితుల కోసం ప్రత్యేకంగా స్మశాన వాటిక స్థలం



ఉన్నప్పటికీ దాని చుట్టూ కాంపౌండ్ వాల్ లేక అస్తవ్యస్తంగా ఉంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో అయినా పరిష్కారం దొరుకుతుందని ప్రజలు ఎంతో ఆశ తొ ఎదురుచూస్తున్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,సెప్టెంబర్ 1 :**
శ్రీకాళహస్తి మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క అధికారి సమాచారం హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు ఏ విధమైన సమాచారాన్ని అడిగినప్పుడు వారికి 30 రోజులలోపు సమాచారాన్ని అందించవలసిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## విజ్ఞానాన్ని పెంపొందించుటకు గ్రంథాలయాలు - డైరెక్టర్



**శ్రీకాళహస్తి పెన్ పవర్ , సెప్టెంబర్ 1**

వివ్యార్థులలో నిగూఢంగా ఉన్న నైపుణ్యాలను పెంపొందించుటకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడుతుందని గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తిలోని శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేసారు. యువత ప్రతి ఆదివారం గ్రంథాలయాన్ని సందర్శించాలని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాల ద్వారా ఎంతో మంది ఉన్నత శిఖరాలను అవరోధించారని వివరించారు. ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్వీఆర్ఎస్ఎస్ శర్మ ఉన్నారు. గ్రంథాలయంలోని పాఠకులతో మాట్లాడుతూ ఇక్కడ అందిస్తున్న సేవలను గురించి వాకబు చేసారు. అలాగే గ్రంథాలయంలో సదుపాయాలు, ఇంకా ఏమి కోరుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథాలయాధికారి లావణ్య ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవంలో విజేతలకు బహుమతులు అందించారు.

## "సర్వాయి పాలెం హై స్కూల్ హెడ్మాస్టర్‌గా తోట -వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ.



**కావలి రూరల్ : పెన్ పవర్- సెప్టెంబర్ 1**

కావలి రూరల్ మండలంలోని సర్వాయిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న పి.వి. రమణ గ్రేడ్-2 ఇటీవల పదవీ విరమణ చేసినందున సీనియర్ ఉపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు సోమవారం ప్రధానోపాధ్యాయులుగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రధానోపాధ్యాయుని వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ పాఠశాలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడానికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, వారి విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి శాయ శక్తులా కృషి చేస్తానన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు మరింత శ్రద్ధతో బోధించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ప్రగతిని నిశితంగా పర్యవేక్షించాలన్నారు. అందరి ఉమ్మడి లక్ష్యం ఈ పాఠశాలను విద్యా, క్రీడలు మరియు సాంస్కృతిక రంగాలలో ఒక ఆదర్శవంతమైన కేంద్రంగా మార్చడం ఈ లక్ష్యసాధనలో అందరి సహాయ సహకారాలు తీసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు.

## కౌంటర్ల ఏర్పాటు ప్రక్రియ పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, సెప్టెంబర్ 1**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పలు సంస్కరణలు చేపట్టారు. ఇందులో భాగంగా దేవస్థానంలో ఉండే కౌంటర్లను ఒకే చోట ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన షెడ్డును సోమవారం సాయంత్రం పరిశీలించారు. అలాగే కౌంటర్ల ఏర్పాటు ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి.

**బోగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 1**

కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉదయం 6గం,, లకు బోగోలు మండల పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, క్లస్టర్ ఇంచార్జి ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి, బూత్ ఇంచార్జి చిలక జానకి రాములు, మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధికారంలోకి వచ్చేది వైసీపీనే విర్రవీగిన కూటమి నేతల లెక్కతీరుస్తాం

## మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ వార్నింగ్




**పలమనేరు,పెన్ పవర్, సెప్టెంబరు 01**

అధికారంలోకి వచ్చేది వైసీపీనే,విర్రవీగిన కూటమి నేతల లెక్కతీరుస్తామని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ వార్నింగ్ ఇచ్చారు. సోమవారం గంగవరం మండలంలోని గంగవరం గ్రామంలో రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో "క్యూర్ కోడ్ పోస్టర్" కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల ముందు 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల మహిళలందరికీ ప్రతి నెలా రూ.1,500 చొప్పున ఇస్తామన్న బాబు అధికారంలోకి వచ్చాక మొహం చాటేశారన్నారు.దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తానన్నాడని,కానీ నేడు సగం మందికి కూడా పథకం డబ్బులు అందలేదని విమర్శించారు.పింఛను పంపిణీ గురించి గొప్పగా చెప్పుకుంటున్న బాబు.. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన వాటి కంటే ఒక్కకొత్త పింఛన్ అయిన మంజూరు చేశారా అని ప్రశ్నించారు.వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు కార్యక్రమం చేపట్టాక కిందికి దిగొచ్చి అరకొరగా తల్లికి వందనం పథకం అమలు చేశారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 87 లక్షల మంది విద్యార్థులకు రూ.13,500 కోట్లు అవసర ముంటే, కేవలం రూ.8,000 కోట్లు విడుదల చేశారని దుయ్యబట్టారు.అధికారంలోకి వస్తే ఇన్ని డబ్బులొస్తాయని గతంలో టీడీపీ నాయకులు బాండ్లు పంచారని,హామీలు అమలు చేయకపోతే కాలర్ పట్టుకొని ఆడగాలని చంద్రబాబు కుమారుడు లోకేష్ చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు గ్రామాల్లోకి వెళ్తే అన్ని వర్గాల ప్రజలూ కూటమి ప్రజాప్రతినిధుల కాలర్ పట్టుకోవడానికి ఎదురు చూస్తున్నారన్నారు.బాబు షూరిటీ-మోసం గ్యారంటీ సమావేశాలు ప్రతి ఒక్క వార్డులో ఏర్పాటు చేయాలని, ఇంటి ఇంటింటికి ప్రచారం చేయాలని, చంద్రబాబు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి,ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలని,ప్రతి కార్యకర్త ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలి, మోసం చేసిన కూటమి పాలకులని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామిలన్నీ నెరవేర్చిన వైఎస్ జగన్ విజయం కోసం రాబోవు ఎన్నికల్లో వైయస్ఆర్ సీపీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేద్దామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ పార్వతి చంద్రప్ప,నాయకులు ప్రహ్లాద, గిరిరాజరెడ్డి, చలపతిరెడ్డి, శ్రీరాములురెడ్డి,మంజునాథ్ రెడ్డి,ఆనంద్,రెడ్డి ప్రసాద్, బద్రీ, బాబు, రెడ్డప్ప,శ్రీనివాసులు అలాగే వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉప్పల దినేష్ సహకారంతో మూడేళ్ల తర్వాత పెన్షన్ మంజూరు

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మోర్ల పద్మ.



**కావలి రూరల్ : పెన్ పవర్ - సెప్టెంబర్ 1**

ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం తలుపు తట్టి మరి అవ్వ, తాతలకు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయడంపై లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఆముదలదిన్నె తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఉప్పల దినేష్ తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 6 గంటలకు ఆముదాలదిన్నె గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల దినేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ప్రతినెల 1వ తేదీ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, పెన్షన్లను అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఆముదాల దీన్నే గ్రామానికి చెందిన మోర్ల పద్మ (భర్త ) లేట్ హజరత్ అయ్యా గత మూడు సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగిందని అయితే గత వైసిపి ప్రభుత్వంలో ఆమెకు పెన్షన్ లభించకపోవడంతో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో ఆమెకు పెన్షన్ మంజూరు చేయించడంతో ఈ కూటమి ప్రభుత్వంలో మొట్టమొదట పింఛన్ 4000 రూ,, అందజేయడంతో ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తపరిచి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపినట్లు తెలియజేశారు. అదేవిధంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పేదలకు అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కావలి కనక పట్టణమే ధ్యేయంగా మా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పని చేస్తున్నారని ఇప్పటికే కావలి రూరల్ మండల పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి, టిడిపి కార్యకర్తలు చక్రపాణి, అజయ్, రఫీ, దాసు, చెంచయ్య, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోను

## ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ మాలేపాటి.



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) సెప్టెంబర్ 1**

దగదర్తి - రాచర్లపాడు ఛానల్ పనులను నాసిరకంగా నిర్మిస్తూ పాత ప్రతిపాదలను తుంగలో తొక్కి, కొత్తగా ప్రతిపాదనలను మార్చి రైతులకు అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కావలి లోని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని కలిసి విషయాన్ని వివరించి, మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ప్రతిపాదనలను గంగలో కలిపి ఇప్పుడు చేస్తున్న పనులు నాసిరకంగా రైతులకు అన్యాయం జరిగేలా ఉన్నాయని తెలిపారు. ఒక రైతుగా.. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ గా.. రైతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోనని, దీనిపై ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ విషయంపై తిరుపతిలోని ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ని, నెల్లూరులోని విజిలెన్స్ %ఇ% ఎన్ఫోర్స్మెంట్, పే %ఇ% అకౌంట్, ఇరిగేషన్ సూపరిండెంట్ ని కలిసి అర్జీలను సమర్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పత్రికా విలేకర్ల సమక్షంలో కావలి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని కలిసి విషయాన్ని కూలంకుషంగా వివరించానని, తప్పక దీనిపై అధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దగదర్తి, అల్లూరు, బోగోలు మండలాలతో పాటు 23 గ్రాముల రైతులకుగాను 23000 ఎకరాల పంట పొలాలు బీడు భూములుగా మారనున్నాయని, రైతుల కడుపు కొట్టడానికి ఇటువంటి పనులు చేపడుతున్నారని తెలిపారు. గతంలో ఎంతో కష్టపడి ఈ కెనాల్ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్ద ప్రతిపాదనలు మంజూరు చేయించామని, కానీ గత వైసిపి ప్రభుత్వంలో దానిని నిర్వీర్యం చేశారని, మరలా ఇప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా ఇటువంటి నాసిరకంగా రైతులకు అన్యాయం జరిగేలా పనులు చేస్తుంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. తక్షణమే డి.ఆర్ ఛానల్ నిర్మాణ పనుల్లో జరిగే అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతుకులకు తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# నాలుగు సార్లు సీఎంగా చంద్రబాబు పాలన భేష్

## ఎన్నో సంస్కరణలు, పథకాల అమలు -రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న విజన్ నాయకుడు

### 30ఏళ్ల చంద్రబాబు రాజకీయాలపై అమర్ ప్రశంస

**పలమనేరు,పెన్ పవర్, సెప్టెంబరు 01,**

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి ఆదివారానికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి విజన్ నాయకులుగా రాణించారని గుర్తు చేశారు.మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సీఎం గా 30కి పైగా కీలకమైన పథకాలు మరియు కార్యక్రమాలతో ఎన్నో సంస్కరణలను ఆయన తీసుకొచ్చారన్నారు. దేశంలోనే సంచలనంగా మారిన ప్రజల వద్దకు పాలన, ప్రజలను భాగస్వామ్యం చేసే జన్మభూమి కార్యక్రమం, ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, దీపం, ఆదరణ పథకం, డ్వాక్రా సంఘాల ఏర్పాటు,ఐటీ కి ప్రాధాన్యత హైటెక్ సిటీ నిర్మాణం,అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, నదుల అనుసంధానం ఇలా చాలా కార్యక్రమాలను తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా తన పాలనలో తెలుగువారి అభివృద్ధికి ఎనలేని కృషిచేసి దేశ రాజకీయాలలోనే తనకంటూ ఓ చెరగని ముద్రను వేసుకున్నారని కొనియాడారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం ఆయన చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు.గొప్ప దార్శనికత ఉన్న ఆయన



నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. 30 ఏళ్ల ఆయన రాజకీయ ప్రస్థానంలో తాము సుదీర్ఘకాలం ఆయనతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రతిభ పోటీలు లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

*ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్.కె బాష.*



**కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) సెప్టెంబర్ 1**

ఇటీవల తెలుగు మాతృభాషా దినోత్సవం సందర్భంగా జలదంకి మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు విశ్రాంత లెక్చరర్ యం వి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో వివిధ అంశాల మీద నిర్వహించిన ప్రతిభ పోటీలలో విజేత లైన విద్యార్థులకు సోమవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్.కె బాష మాట్లాడుతూ రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు,విశ్రాంత లెక్చరర్ ప్రసాద్ రావు ధర్మపత్ని రత్నమ్మ పేరు మీద విద్యార్థులకు వివిధ అంశముల మీద ప్రతిభ పోటీలు నిర్వహించి వారిలో మేధాశక్తి , జీజ్ఞాస, పెంపొందించు కొనుటకు ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రాధనోపాధ్యాయులు కె వింధ్యావళి మాట్లాడుతూ ప్రసాద్ రావు మా పాఠశాల నందు ప్రతిభా పోటీలు నిర్వహించి విజేతలైన, మా విద్యార్థులకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం చాలా సంతోషకరమైన విషయమని, వారికి మా పాఠశాల తరుపున ధన్యవాదములు తెలియచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రదాత అభివృద్ధి విధాత నేడే వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి....



**సీతారామపురం పెన్ పవర్ ఒసెప్టెంబర్ 1**

సీతారాంపురం పంచాయతీలోని వైయస్సార్ విగ్రహం వద్ద. మండల వైఎస్ఆర్సిపి కన్వీన ర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి సోమవారం విలేకరుల సమావేశ ంలో మాట్లాడుతూ వైయస్సార్ వర్ధంతి సందర్భంగారేపు ఉదయం (2/09/2025) సీతారాంపురం మండలం లోని ఇది పంచాయతీలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వైయస్సార్ విగ్రహం దగ్గరికి సర్పంచులు. ఎంపీటీసీలు. జడ్పీటీసీలు. కార్యకర్తలు అభిమానులు అందరు విచ్చేసి ఆ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులు అర్పించాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటలకు ప్రతి ఒక్క కార్యకర్తలు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య. మా భయ్యా. సతీష్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జీలుగా, నవరత్న విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,సెప్టెంబర్ 1**

శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరి గ్రామంలో రైతులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జీలుగా విత్తనాలు, నవరత్న విత్తనాలు పంపిణీ చేశారు. జీలుగ విత్తనాలను పంట పొలాల్లో చల్లి అవి ఏపుగా పెరిగిన తర్వాత దున్నడం వల్ల ఆ భూమిలో సారవంతం పెరిగి వచ్చే వర్షాకాలంలో పంట దిగుబడి పెరిగేందుకు ఎంతో దోహద పడుతుందని రైతులకు తెలియజేశారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా 10 కిలోల బస్తాను అందజేయడం జరిగిందన్నారు.



# వినాయకుడికి పట్టు వస్త్రాలు సమర్పణ






**శ్రీకాళహస్తి పెన్ పవర్, సెప్టెంబర్ 1 :**
శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం తరఫున కాణిపాక బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఈవో బాపిరెడ్డి కాణిపాక ఈవో పెంచల్ కిషోర్ కు అందజేశారు. ముందుగా కాణిపాకం ఈవో వీరికి మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేసి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు, ఈవో దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ చేతుల మీదుగా పెళ్లకూరులో పెన్షన్ పంపిణీ కార్యక్రమం




**సూళ్లూరుపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 1**
పెళ్లకూరు మండలంలోని పెళ్ళకూరు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ చేతులమీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు, ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రతి నెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీల రాణి, పెళ్ళకూరు మండలాధ్యక్షులు సంచి కృష్ణయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నలి వాసు, నాగేందర్ రెడ్డి ,రమేష్ నాయుడు, ప్రసాద్ రెడ్డి ,కందమూడి శివకుమార్, సిద్దులు నాయుడు, పోలయ్య, బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, పెళ్ళకూరు సర్పంచి తడగల వాణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటితో 30 సంవత్సరాలు కత్తెర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్.



**పెన్ పవర్, గుంటూరు, సెప్టెంబర్.01**
జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం. నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలన సుదీర్ఘంగా 30 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో కీలకం అని ప్రశంసించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు చంద్రబాబు ఆశయ సాధన తోనే జరిగింది అని గుర్తు చేసుకున్నారు. నూతన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు, ప్రస్తుతం ప్రభుత్వం లో మన ముఖ్యమంత్రి మహిళకు ఉచిత బస్సు, తల్లికి వందనం వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సుపరిపాలన అందించారు. ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం లో ఎంతో కృషి చేస్తూ ప్రపంచ స్థాయి రాజధాని గా అమరావతి నీ తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేస్తూ, కడప జిల్లాలో మొదటి సారి నీరు తీసుకుని వచ్చిన అపర భగీరథుడిగా మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేయుచు, ఇలానే ఇంకో 10 సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రూరల్ ఎంపీడీవో బండి శ్రీనివాస్ , శామ్యూల్ పాల్ , పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కూచిపూడి మోహన్ , జిల్లా అధ్యకులు పూర్ణ చంద్రా రెడ్డి మరియు జెడ్పీ పరిపాలన అధికారులు మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## మహాగణపతి ఆశీస్సులతో మహా అన్నదానం

**పెన్ పవర్ కారంపూడి సెప్టెంబర్ 1**
మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మహా అన్నదానాన్ని నిర్వహించారు. మహా అన్నదానాన్ని మొత్తం కూడా దండా సుభాష్ గారి జ్ఞాపకార్థం వాళ్ల కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరు అంజయ్య, కర్ణ అమర సైదారావు, పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బూస రామాంజనేయులు, జనసేన పట్టణ అధ్యక్షుడు తెలగనేని లక్ష్మయ్య, గణితి అమరయ్య, తోట రంగారావు, సంగినేటి బాలకృష్ణ, శీను,సారథి, కామేపల్లి నరేంద్ర, టి హెచ్, భాను, కర్ణ బుజ్జి, ఉల్లి బాబు, పెనుగొండ్ల పేరయ్య, నాని, శీను, కాసు సీతారామయ్య, వీర స్వామి, సిగ్గం కాశి, గుమ్మడిపల్లి శీను, జక్కా శివ సాయి, తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## ఆటో డ్రైవర్లకు ఆర్థిక వనరులు కల్పించాలి



**భట్టిప్రోలు, పెన్ పవర్ సెప్టెంబర్. 1 :**
స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో ఉపాధిని కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలను కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఏఐటియుసి వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలను కల్పించాలని,ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ లక్ష్మి గణపతి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్మికులు స్థానిక బస్టాండ్ వద్ద నుండి మండల రెవెన్యూ కార్యాలయం వరకు ఆటలతో ర్యాలీ నిర్వహించి మండల తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాలాజీ, శ్రీనివాస రావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామన్నారు.అయితే మహిళల ఉచిత ప్రయాణం ఆటో కార్మికుల జీవన ఉపాధి పై కోలుకోలేని విధంగా దెబ్బతీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వమే ఆటో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.రోజంతా కష్టపడినా ఆటో కార్మికుల జీవనం దుర్భరంగా మారిందని వారు ఆందోళన చెందారు.దీంతో అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసిన కార్మికులు ప్రతినెల కిస్తీలు చెల్లించలేక ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బాలాజీ, శ్రీనివాసరావులు పేర్కొన్నారు.కుటుంబ పోషణ కష్టంగా మారిన ఆటో కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వారా రూ 15 వేలు ఆర్థిక సహాయం అందిస్తామని,ఈ చలానా 30 శాతంకు తగ్గిస్తామని,జీవో నెంబర్ 21,31 లను సవరిస్తామని,ఆటో డ్రైవర్లకు వ్యక్తిగత ప్రమాద చంద్రన్న బీమా పాలసీని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతామని,ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులకు రూ 25 లక్షల ఆరోగ్య అభిమానం అమలు చేస్తామని ఇచ్చిన తదితర హామీలను తక్షణమే అమలు చేయాలని బాలాజీ , శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు ఉద్యమ నాయకులు సజ్జ విశ్వనాథం,ఆటో యూనియన్ అధ్యక్షులు కట్టా వెంకటేశ్వరరావు, నాయకులు నాగూర్ మీరా,పీటర్ పాల్, అశోక్,కర్రా చిన్నా, శ్రీనివాసరావు, నాయక్,నరసింహ, ఎం.హరి, ఆనందరావు,అబ్రా, హీబ్రూ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలింపుకెళ్తున్న గ్రానైట్ లారీల స్వాధీనం

### -కమర్షియల్ టాక్స్ అధికారుల చర్య




**పెన్ పవర్ కారంపూడి సెప్టెంబర్ ::1**
ప్రకాశం జిల్లా మార్టూరు నుండి మహారాష్ట్రకు బిల్లులు లేకుండా తరలిస్తున్న గ్రానైట్ లారీలపై కమర్షియల్ టాక్స్ అధికారులు భారీ చర్యలు చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో మాచర్ల-నరసరావుపేట రహదారిపై తనిఖీలు నిర్వహించిన అధికారులు మొత్తం ఎనిమిది లారీలను ఆపి పరిశీలించారు. రవాణాకు సంబంధించిన పత్రాలు, జీఎస్టీ బిల్లులు లేవని గుర్తించిన అధికారులు లారీలను స్వాధీనం చేసుకుని కారంపూడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**డ్రైవర్ల ఆవేదన**

ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. “మేము కేవలం డ్రైవర్లం మాత్రమే. గ్రానైట్ లోడింగ్ సమయంలో సరుకు బిల్లులు ఇవ్వలేదు. ఇప్పుడు అక్రమ రవాణా ఆరోపణలు మాపై పడుతున్నాయి. ఈ ఘటనతో మేము ఇబ్బందులు పడుతున్నాం” అని వారు తెలిపారు.

**అధికారుల ప్రకటన**

కమర్షియల్ టాక్స్ అధికారులు మాత్రం రవాణాకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు చూపించకపోవడంతోనే లారీలను స్వాధీనం చేసుకున్నామని స్పష్టం చేశారు. “సరైన బిల్లులు లేకుండా రవాణా జరిగితే అది స్పష్టమైన అక్రమం. తగిన ఆధారాలు లేని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడమే గాక, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తాం” అని ఒక అధికారి తెలిపారు.

**ప్రజల అభిప్రాయాలు**

స్థానిక వ్యాపారవర్గాలు, ప్రజలు ఈ ఘటనపై విభిన్నంగా స్పందించారు. “గ్రానైట్ రవాణా పేరుతో కోట్ల రూపాయల పన్ను ఎగవేత జరుగుతుందనే అనుమానాలు ఎప్పటినుంచో ఉన్నాయి. అధికారులు ఇప్పుడు కఠిన చర్యలు తీసుకోవడం సమంజసం” అని కారంపూడి వ్యాపారవేత్తలు అభిప్రాయపడ్డారు. మరోవైపు కొందరు డ్రైవర్ల సంఘాలు మాత్రం “మాత్రం డ్రైవర్లను ఇరుకున పెట్టడం అన్యాయం. నిజమైన యజమానులపై చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు.

**తదుపరి చర్యలు**

ఈ ఘటనపై సంబంధిత విభాగాలు పూర్తి విచారణ చేపట్టనున్నాయి. లారీల యజమానులు అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాహనాల విడుదల జరిగే అవకాశం ఉందని సమాచారం. ఇక ఈ ఘటనతో గ్రానైట్ రవాణాలో జరుగుతున్న అక్రమాలపై అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## కోవిలంపాడు లో ఘనంగా అమీనా అఖీఖా వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న ఆర్ కె వలి



**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 1**
మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ప్రముఖ ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ మహమ్మద్ రఫీ కుమారుడు షేక్ అబ్దుల్ సలాం కుమార్తె అమీనా అఖీఖా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు ఆర్.కె. వలి, కోయిలంపాడు ఉపసర్పంచ్ టి. బాబురావు నాయకులు షేక్ మౌలాలి (గాంధీ), రుసుం ఖాసిం పీరా, షబనా స్వీట్స్ బాషా, షేక్ మాబు, రంతుల్లా పలువురు స్థానికులు హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ప్రజల వద్దకే భరోసా పెన్షన్

### -ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేత




**గూడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 1**
ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా గూడూరు పట్టణంలోని 16వ వార్డు పోలేరమ్మ దేవాలయం వీధి నందు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు రహీం,జహంగీర్, రవీంద్ర రెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సచివాలయ సిబ్బంది,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి పునాదులు వేసిన చంద్రబాబు

### -ఎమ్మెల్యే డాక్టర్ పాశిం ప్రశంసలు




**గూడూరు,పెన్ పవర్, సెప్టెంబర్ 1:**
రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించి నేటికి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గూడూరు మునిసిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి శాశ్వత పునాదులు వేశారనీ, ఐటీ విప్లవం, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రజా సంక్షేమం అన్నింటిలోనూ ఆయన చూపిన దూరదృష్టి వల్లే ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ, ఆయన ఆశయాలకు అనుగుణంగా గూడూరులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు రాబట్టేందుకు నేను నిరంతరం కృషి చేస్తాను అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పిలుపుతో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని సీఎం దీర్ఘాయుష్షు, శాశ్వత ప్రజా సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు.

## నేడే వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి..

**మండలంలోని గ్రామాలలో వైయస్సార్ విగ్రహాల వద్ద నివాళు లు అర్పించమని పిలుపునిచ్చిన కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి..**



**పెళ్ళకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 1**
వైయస్సార్ వర్ధంతి సందర్భంగా రేపు ఉదయం (02/09/2025) పెళ్లకూరు మండలం లోని ప్రతి పంచాయతీలో ఉన్న వైయస్సార్ విగ్రహాల వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అందరూ కలిసి నివాళులర్పించి ఆ తర్వాత ఉదయం 9 గంటలకు పెళ్ళకూరు మండలం లోని వైయస్సార్ విగ్రహం వద్దకు ఎంపీపీ జడ్పిటిసి ,సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అందరం మహానేత వైయస్సార్ గారికి నివాళులర్పించవలసిందిగా ఈ కార్యక్రమం కు ప్రతి ఒక్కరం వచ్చి నివాళులర్పించవలసిందిగా కోరుకుంటూ. కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాజీ ఎన్ డి సి బి చైర్మన్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి.

# అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 1**

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అందిస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని 7వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అర్హులైన ఏ ఒక్కరికి పెన్షన్లు తొలగించడం లేదని ఎమ్మెల్యే తెలిపారు.. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించేందుకు వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి అర్హులైన వారికి పెన్షన్ తొలగిస్తున్నట్లుగా కొత్త కొత్త డ్రామాలకు తెరతీస్తున్నారని కానీ వారి మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. ఈరోజు పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు ఒకే ఇంట్లో పూర్తి అంగవైకల్యం కలిగిన ఒక వ్యక్తికి 15000, వితంతు పెన్షన్ ద్వారా 4000 రూపాయలను మొత్తం 19 వేల రూపాయలు ఇచ్చినప్పుడు వారి కుటుంబంలో కనిపించిన ఆనందం ఎప్పటికీ మర్చిపోలేనిదని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో భారీ పరిశ్రమలు రాష్ట్రంలోకి తీసుకువస్తున్నారని, వాటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని వివరించారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.5 అన్నా క్యాంటీన్ వంటి పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. ముందుగా 7వ వార్డు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండా ను పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి అధికారులు వార్డు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా, పార్టీ నాయకులు ఉన్నం భాస్కర్, షేక్ రూబీ, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ మున్నా, ఖాదర్ బాషా, ఖలీల్, ఆఫీస్ మసూద్ ఖాదర్ వలీ నాయబ్ రసూల్, జహీర్, నసీర్, సలాం, ఫిరోజ్, జియావుద్దీన్, మూస , కరిముల్లా, ఫసల్, ఖుద్దూస్, నజీర్, భాష, అల్లం వెంకటేశ్వర్లు, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, కల్లూరి శైలజ, పువ్వాడ మౌనిక, మురారిశెట్టి వెంకట సుదీర్, కొత్తూరు వెంకట సుధాకర్, మహర్షి శ్రీను, చక్క కేశవ, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, షేక్ షరీఫ్, ముప్పవరపు వేణు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ గా అవకాశం ఇవ్వండి

### ఎమ్మెల్యే ఇంటూరికి కోవూరు గ్రామస్తుల వినతి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 1**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని కలిసిన కోవూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నాదెండ్ల రమణయ్య, పల్నాటి హనుమంతరావు, గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ సహకారంతో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళలకు కేటాయించినారు. ఎస్సీ సామాజిక వర్గంనకు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ కి ఎస్సీ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని, తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ ఉంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేస్తున్న కోవూరు గ్రామానికి చెందిన పల్నాటి సుధారాణి భర్త హనుమంతరావు కు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి అవకాశం కల్పించవలసిందిగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు అర్జీ ఇచ్చిన కోవూరు గ్రామ టిడిపి నాయకులు నాదెండ్ల రమణయ్య, పల్నాటి హనుమంతరావు తదితరులు ఉన్నారు.

# జి.మేకపాడు గ్రామాన్ని కనిగిరి నియోజకవర్గం లో కలపండి

### ఎమ్మెల్యే ఇంటూరికి వినతి పత్రం అందజేసిన జి. మేకపాడు గ్రామస్తులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 1**

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం జి మేకపాడు గ్రామస్తులు కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరావు మర్యాదపురం గా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ గ్రామం కందుకూరు నియోజకవర్గం లో ఉందని, కానీ మా గ్రామానికి కందుకూరు నియోజకవర్గానికి సుమారు 45 కిలోమీటర్ల దూరం ఉన్నందువలన మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే కి తెలియజేశారు. మా గ్రామానికి అతి తక్కువ దూరంలో ఉన్న కనిగిరి నియోజకవర్గం లో మా గ్రామాన్ని కలపాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయాన్ని పై అధికారులు దృష్టి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడపాటి బ్రహ్మయ్య గ్రామస్తులు లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, లక్కిరెడ్డి మల్లికార్జున, ఉప్పతి శ్రీనివాసులరెడ్డి, దాదాని వెంకటేశ్వర్లు నేలపాటి దావీదు మల్లికార్జున ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ముత్తుముల స్వంత నిధుల నుండి పెన్షన్ పంపిణీ

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 1**

గిద్దలూరు పట్టణం, 17వార్డు పాములపల్లె రోడ్డులో నివాసం ఉంటున్న 'పెసరపాటి మహేష్ ఆచారి' కి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సొంత నిధుల నుండి రూ. 4 వేలు పెన్షన్ ను స్థానిక నాయకులు అందచేశారు. ఈ పెన్షన్ నగదును గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య లబ్ధిదారునికి అందచేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మహేష్ ఆచారికి గత ఆగష్టు నెల నుండి ఎమ్మెల్యే స్వంత నిధుల నుండి ప్రతీ నెల రూ. 4 వేలు అందచేస్తున్నారని, ప్రభుత్వం నుండి సామాజిక పెన్షన్ మంజూరు అయ్యేంత వరకు ఎమ్మెల్యే పెన్షన్ అందచేస్తారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇన్చార్జ్ పిడతల రవితేజ, గిద్దలూరు మద్దిలేటి, దూదేకుల దస్తగిరి, బొర్రా రాఘవేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్యానికి తోడ్పాటు

### 73 మంది బాధితులకు 43.07 లక్షల సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 1**

పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు నిజమైన సంజీవనిగా ఉపయోగపడుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 73 మంది లబ్ధిదారులకు 43.07 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అలాగే ఒక ఎల్ ఓ సి బాధిత కుటుంబానికి రూ. 3.00 లక్షలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టతరంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల ఆరోగ్య విషయంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని రోగాలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేదలకు ఏలాంటి వైద్య సహాయ ఖర్చులకు నిధులు విడుదల చేయకుండా చేయకుండా పేద ప్రజల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని విమర్శించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల అధ్యక్షుడు పూరిమెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# చెంచులకు తాగు నీటిని అందించిన అసిస్ట్



**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 1**

మండలంలోని సింగుపల్లె చెంచుగూడెంలో ఉన్న తాగునీటి బోరును అసిస్ట్ సంస్థ బాగుచేయించి గిరిజనుల దాహార్తిని సోమవారం తీర్చింది. సమాజం పట్ల,విద్యాపట్ల కల్చరల్ ప్రోగ్రామ్ ద్వారా వారిని చైతన్యవంతులను చేశారు. ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు,పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేని వారిని గుర్తించి, వారికి అవసరమైన సర్టిఫికెట్ లను అసిస్ట్ సంస్థ మంజూరు చేయించింది. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డిప్యూటీ డైరెక్టర్ టి రామారావు, ఏరియా కోఆర్డినేటర్ ఏ శ్రీనివాసరావు,ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎన్ హనుమంత రావు,కమ్యూనిటీ ఆర్గనైజర్ పదర పొలయ్య,గిరిజనులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సీఎం చంద్రబాబు

### ఎంతోమందికి రాజకీయ నాయకులకు ఓనమాలు నేర్పిన రాజకీయ గురువు చంద్రబాబు -సంపద సృష్టికర్త అభివృద్ధికి ఆధ్యుడు

### పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నేత -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 1**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆధునికత వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడిగా నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక గుర్తింపు పొందారని. గత మూడు దశాబ్దాల కాలంలో నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, అభివృద్ధి-సంక్షేమాల సమన్వయంతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలిసారిగా ముఖ్యమంత్రి పదవి చేపట్టి నేటికీ 30ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా విజనరీ నేత తెలుగు నేల గర్వించే నాయకుడు నారా చంద్రబాబునాయుడు కి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

**మహిళా సాధికారత - కొత్త దారులు....**

దేశంలోనే తొలిసారిగా డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టి లక్షలాది మహిళలకు ఆర్థిక బలం కల్పించారు. కట్టెల పొయ్యి సమస్యను తొలగించి, "దీపం పథకం" ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించి వంటింటి మహిళలకు ఊరట కలిగించారు.

**అట్టడుగు వర్గాల సంక్షేమానికి కృషి...:** బీసీల కోసం ఆదరణ పథకం,



ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనలు అమలు, మైనార్టీల కోసం ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టి ప్రతి వర్గానికి అండగా నిలిచారు.

**విద్యుత్, టెలికాం రంగాల్లో సంస్కరణలు... :** ప్రతి ఇంటికి విద్యుత్ చేరేలా విప్లవాత్మక మార్పులు చేశారు. దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ విమానాశ్రయం నిర్మాణం, టెలికాం రంగంలో కీలక మార్పులు చేసి ఆధునికతకు శ్రీకారం చుట్టారు.

**ఆధునిక రవాణా - ఐటీ విప్లవం... :** నేషనల్ హైవేలు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్ ద్వారా రోడ్ల విస్తరణ చేసి రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా తీర్చిదిద్దుతూ, హైటెక్ సిటీ ద్వారా ప్రపంచ స్థాయి ఐటీ విప్లవానికి నాంది పలికారు.

**జవిజన్ 2020 - అభివృద్ధి లక్ష్యాలు... :** విజన్ 2020 ద్వారా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశించి, విద్య, ఉపాధి రంగాల్లో సంచలన మార్పులు తీసుకొచ్చారు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల పెంపుతో రైతు బిడ్డలకు ప్రపంచవ్యాప్త అవకాశాలు కల్పించారు. ఈ-గవర్నెన్స్, ఈ-సేవ ద్వారా ప్రభుత్వాన్ని డిజిటల్‌గా ప్రజల గడపకు చేర్చారు.

**పేదల - రైతుల పక్షపాతి..:** పేదల కోసం అన్న క్యాంటీన్ ప్రారంభించి 5 రూపాయలకే భోజనం అందించారు. రైతుల కోసం డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ, నదుల అనుసంధానం ద్వారా సాగునీరు, తాగునీటి అవసరాలకు అండగా నిలిచారు.

**సామాజిక న్యాయం - కొత్త రాజధాని కల..:** ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సామాజిక న్యాయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం తొలి ముఖ్యమంత్రిగా అమరావతి రాజధాని కలను ఆవిష్కరించారు.

పేదరిక నిర్మూలనలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్‌కు శ్రీకారం చుట్టి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక పాల్గొన్నారు.